తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

సంపుటి: 1 సంచిక: 62 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ సోమవారం 7-10-2024 వెల: 5/రూ -









# చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

### చెన్నై ఎయిర్ షోలో అపశ్రుతి.. ఐదుగురి దుర్మరణం

### 100 మంది ఆస్పత్రి పాలు.. ఎండ వేడి, ఉక్కపోతతో సొమ్మసిల్లిన వైనం

### ఆదివారం కావడంతో ఉదయం నుంచే ప్రదర్శనకు పోటెత్తిన జనం

### 15 లక్షల మందికి పైగా రావడంతో జనసంద్రంగా మారిన తీరం

చెన్నై: అసలే ఆదివారం..పైగా బీచ్‌లో మెగా ఎయిర్‌షో..! ఇంకేముంది ఉదయం 8గంటల నుంచే చెన్నై మెరీనా బీచ్‌కు జనం పోటెత్తారు. చెన్నైతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారూ లక్షలాదిగా తరలిరావడంతో బీచ్‌కు వెళ్లే దారులన్నీ జనంతో కిటకిటలాడాయి. చూస్తుండగానే ఇసుకేసినా రాలనంతగా సుమారు 15లక్షల మంది పోగయ్యారు..! మరోవైపు విపరీతమైన ఎండ.. భరించలేని ఉక్కపోత.. సరిగా ఊపిరి కూడా తీసుకోలేని పరిస్థితి..! ఈ పరిస్థితుల్లో ఎయిర్‌షో ప్రారంభమైన కొద్దిసేపటికే చూస్తుండగానే సుమారు 230 వరకూ సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వైద్య సిబ్బంది కొందరికి అక్కడే చికిత్స అందించారు.

2లో

# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్

- నదిలో మురికిని పూర్తిగా ప్రక్షాళన చేసి అద్భుతంగా మారుస్తాం: సీఎం రేవంత్
- గోదావరి, సరస్వతి, కృష్ణా.. అన్నట్టుగా మూసీ పేరునూ పిల్లలకు పెట్టుకుంటారు
- ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఆగదు
- నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం
- నాటి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేస్తే తాము ఉద్యోగాలిస్తున్నామని వ్యాఖ్య
- తొమ్మిదవ తేదీన టీచర్ నియామక పత్రాలు అందిస్తామని వెల్లడి

హైదరాబాద్: ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ పథకం ఆగదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పరీవాహకం పరిధిలో ఉన్న పది వేల కుటుంబాలకు మురికి జీవితం కాకుండా మంచి జీవితం అందించటం కూడా ఈ ప్రాజెక్టులో భాగమని పేర్కొన్నారు. "మన ఇళ్లలో ఆడబిడ్డలకు గోదావరి, సరస్వతి, నర్మద, కృష్ణా.. ఇలా నదుల పేర్లు పెట్టుకుంటాం. మరి మూసీ కూడా నది పేరే కదా. ఆ పేరు ఎందుకు పెట్టుకోవటం లేదు. మూసీ అనగానే మురికి కూపమన్న భావన రావడమే దీనికి కారణం. అందుకే ఆ మురికిని ప్రక్షాళన చేసి.. నదిని అద్భుతంగా మార్చుతాం. పిల్లలకు మూసీ అన్న పేరు పెట్టుకునేలా చేస్తాం" అని రేవంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో గతంలోనే నోటిఫికేషన్లు జారీ అయిన ఉద్యోగాలకు సంబంధించి ఎంపికైన 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలను సీఎం రేవంత్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే..



"గతంలో ఎన్నో ప్రాజెక్టులకు భూసేకరణ జరిపినప్పుడు లేని ఇబ్బంది మూసీ విషయంలో ఎందుకు? ఆ కుటుంబాలు జీవితాంతం మురికిలోనే ఉండాలా? వారిని బాగు చేసే బాధ్యత ప్రభుత్వంతీసుకుంటుంది. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందించటంతోపాటు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మూసీ పరిధిలో 10వేల కుటుంబాలు ఉన్నాయని 33 బృందాలు ఆరునెలల పాటు సర్వే చేసి తేల్చాయి. బఫర్ జోన్‌లో ఉన్న వారిని ఎలా ఆదుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రాజెక్టును అడ్డుకోవడం కాదు.. కావాలంటే ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి. కాళేశ్వరం కోసం లక్ష కోట్లు తగలబెట్టిన వారికి ఇది తెలియదా? ఇటీవల బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీఆర్ఎస్ నేతల తరహాలోనే

2లో



## రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

- మోసపూరిత వైఖరిని అంతటా ప్రచారం చేస్తున్నారు
- రూ.2 లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ
- 50 శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదు
- 30 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు

2లో

## ఉచిత విద్యుతిస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

### ప్రధాని నరేంద్ర మోదీకి కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ సవాల్ విసిరారు.





## నేడు ప్రధానితో సీఎం భేటీ

- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కూడా
- రేపు అమిత్‌షా, నిర్మల, గడ్కరీతో..
- రైల్వే జోన్, విశాఖ ఉక్కు,
- వరద సాయంపై చర్చ
- రాజధాని, పోలవరానికి నిధులపైనా..

అమరావతి, అక్టోబరు 6 : ముఖ్యమంత్రి చంద్రబాబు సోమ, మంగళవారాల్లో ఢిల్లీలో పర్యటించనున్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్, విశాఖ స్టీల్‌ప్లాంటు, వరద సాయం తదితర అంశాలే ప్రధాన ఎజెండాగా ప్రధాని మోదీని, పలువురు కేంద్ర మంత్రులను కలుస్తారు. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు

(మిగతా 2వ పేజీలో)



2లో

# గాజా మసీదుపై బాంబుల వర్షం

### ఇజ్రాయెల్ దాడుల్లో 19 మంది మృతి

### పాఠశాలపైనా విరుచుకుపడిన సైన్యం.. నలుగురి మృతి

### ఉత్తర గాజా, దక్షిణ బీరుట్‌పై దాడులు ఉధృతం

## ఉద్యోగ భద్రత కల్పించండి

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల విజ్ఞప్తి



## 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి

- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి..
- దేశానికే రోల్‌మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం తెస్తున్నాం
- డిప్యూటీ కలెక్టర్లతో ముఖాముఖిలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

# 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి



హైదరాబాద్: 'ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. మీరు బాగా పనిచేస్తే ప్రజలకు మేలు జరగడమే కాదు.. ప్రభు త్వానికి మంచి పేరు వస్తుంది. సామాన్యులతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలి. గతానికి, ప్రస్తుతానికి తేడా కనపడాలి'అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి ఆదివారం హైద రాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో ముఖా ముఖి సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల నుంచి విముక్తి కలిగించేలా దేశానికే రోల్‌మోడల్‌గా ఉండే కొత్త రెవెన్యూ చట్టాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొనేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామ న్నారు. వ్యవస్థలో ఒకరిద్దరి తప్పుల కారణంగా అందరికీ చెడ్డపేరు వస్తోం దని, అలాంటి పరిస్థితులు తలెత్త కుండా జాగ్రత్తగా పనిచేయాలని, స్పెష ల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు వేసే ప్రతి అడుగు రెవెన్యూ వ్యవస్థకు వన్నె తెచ్చేలా ఉండాలన్నారు. రెవెన్యూ సేవల్లో అంతరాయాన్ని నివా రించేలా నల్లగొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టామని.. ఈ క్రమంలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని రూపొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుందని వివరించారు. కొత్త చట్టం వచ్చేలోగానే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామన్నారు.

**3 నెలలకోసారి లీగల్ సమావేశాలు..**

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం రాజీపడవద్దని మంత్రి పొంగులేటి సూచించారు. భూముల పరిరక్షణ కోసం మూడు నెలలకోసారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో లీగల్ టీంలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. రెవెన్యూ మంత్రిగా ఎవరున్నా భూముల రికార్డులను టాంపరింగ్ చేసేందుకు వీల్లేకుండా రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపడతామని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోయినా పట్టించుకోని గత ప్రభుత్వం.. అప్పు చేసి మరీ ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది కట్టిందని విమర్శించారు. కొన్ని జిల్లాల్లో కలెక్టరేట్‌లు ఉన్నా కొత్తవి నిర్మించిందని.. తానైతే అలాంటి పనులు చేయబోనని పొంగులేటి స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగంలో చేరిన వారితోపాటు సర్వీసులో ఉన్న వారికి కూడా శిక్షణ తప్పనిసరి చేస్తామని.. ఇందుకోసం రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్ట్ నిర్ధారణకు కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి జాబ్ చార్ట్ రూపొందిస్తామన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల్లో ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. 33 జిల్లాల్లో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను ఏర్పాటు చేస్తామని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల కేడర్ స్ట్రెంగ్త్ పెంచుతామని, 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు పంపడంపై దసరాలోపే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కె. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి భాస్కరరావు, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్

మూసీ ప్రాజెక్టుపై మాట్లాడుతున్నారు. ఆయన అంగీ మార్చినా బీఆర్ఎస్ వాసనను వదిలించుకున్నట్టు లేదు. సబర్మతి తరహాలో మూసీని అభివృద్ధి చేద్దాం. కేంద్రం నుంచి ఓ 20 వేల కోట్లు వచ్చేలా బీజేపీ ఎంపీలు చేయలేరా? పరామర్శల పేరుతో మూసీ పరీవాహక ప్రాంతాలకు వచ్చే కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను ఓ వారంపాటు అక్కడే ఉంచితే ఆ ప్రాంత జనం కష్టాలేమిటో తెలిసి వస్తాయి.

**గతంలో నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేశారు..**

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన నాటి ప్రభుత్వ పెద్దలు.. నియామకాలను పట్టించుకోలేదు. వీటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను పరిష్కరించటం తమ బాధ్యతగా భావించకపోవటం వల్ల ఏళ్ల తరబడి నియామకాలు పెండింగ్‌లో ఉండిపోయాయి. యువతకు ఉద్యోగాలు రావాలంటే నాటి సీఎం, మంత్రుల కుర్చీల్లో కూర్చున్న వారి ఉద్యోగాలు ఊడాలని విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమంలో చెప్పాను. దాన్ని మీరు చేసి చూపించారు. మా కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందం చూస్తూ.. మేం సీఎంగా, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశాం. ప్రభుత్వం ఏర్పడ్డ 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలు కల్పిస్తూ.. నిరుద్యోగ యువత తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసేలా నియామక పత్రాలను అందించాం. ఇప్పుడు దసరా ముందు 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించటం ద్వారా వారి కుటుంబాలు మరింత ఆనందంగా పండుగ నిర్వహించుకునేలా చేశాం. మరో 11,063 మందికి ఈ నెల 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించబోతున్నాం.

**ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారు?**

భాక్రానంగల్ డ్యామ్ నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం వరకు దశాబ్దాలుగా నిలబడి ఉండేలా కట్టిన నాటి ఇంజినీర్లను, హైదరాబాద్ వెలుపల జంట జలాశయాలకు ప్లాన్ చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యలను ఆదర్శంగా తీసుకుంటారా? లేక కట్టిన కొన్నేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఉద్యోగులు, ఇంజనీర్లు నిర్ణయించుకోవాలి. కొత్తగా విధుల్లోకి చేరుతున్న ఇంజనీర్ల చేతుల మీదుగా రీజనల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతున్నాయి. చెక్‌డ్యామ్‌లు మొదలు కాళేశ్వరం వరకు గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాల నాణ్యత డొల్లతనాన్ని చూపిస్తాం రండి.. నాటి మంత్రులకు ఇదే నా సవాల్.



**దసరా ముందు సంతోషం నింపాం: మంత్రి కోమటిరెడ్డి**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి మహనీయ ఇంజనీర్లు పనిచేసిన ఈ నేలమీద ఇప్పుడు కొందరు ఇంజనీర్లు విచారణకు హాజరుకావాల్సిన పరిస్థితి రావటం బాధగా ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. "అధికారులు అందించిన ప్లాన్లను పక్కనపెట్టి తానే పెద్ద ఇంజనీర్ అన్నట్టుగా నాటి సీఎం కేసీఆర్ కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినేలా చేశారు. ఏళ్ల క్రితం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదు. అలా పెండింగు పెట్టిన వాటిని తమ ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వటం ద్వారా దసరా ముందు వారి ఇళ్లలో సంతోషాన్ని నింపుతోంది. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నవారు బాధ్యతగా పనిచేయాలి. నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి. దశాబ్దాలుగా అద్భుత సేవలందిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టును కొత్త ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలి. కట్టిన మూడేళ్లకే కుంగిన కాళేశ్వరం ప్రాజెక్టును కాదు" అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు కె.కేశవరావు, నేతలు కోదండరెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధానితో సీఎం భేటీ

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో హస్తినకు బయల్దేరతారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రధానితో సమావేశమవుతారు. ఆ తర్వాత రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుస్తారు. మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రోడ్డురవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో భేటీ అవుతారు. బుడమేరు సహా రాష్ట్రంలో వరదలపై కేంద్రానికి నివేదిక సమర్పించిన తర్వాత తొలిసారి ప్రధానిని చంద్రబాబు కలవనున్నారు. రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడం, వరద సహాయ నిధులు, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధుల విడుదలకు ఎలాంటి ఆటంకాలూ లేకుండా చూడడం, పోలవరం నిర్మాణానికి ముందస్తు నిధులపై కూడా చర్చించనున్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి

(మొదటి పేజీ తరువాయి

అమరావతి, అక్టోబరు 6 : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబొరేటరీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, 3నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని మొర పెట్టుకున్నారు. వారు డిప్యూటీ సీఎంను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. ఆర్‌డ బ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల సమస్య పరిష్కరిస్తామని, పెం డింగ్ వేతనాలు విడుదలయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తామని పవన్ హామీ ఇచ్చారు. కాగా, కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గత పదేళ్లుగా హెల్పర్‌గా పనిచేస్తున్న తనను మూడు నెలల కిందట విధుల నుంచి తొలగించారని బి.సుజన కుమారి అనే దివ్యాంగురాలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తనకు పుట్టుకతోనే ఒక కిడ్నీ లేదని, బరువులు ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కోరారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడతానని పవన్‌కల్యాణ్ తెలిపారు.

# గాజా మసీదుపై బాంబుల వర్షం

డెయిర్ అల్- బలాహ్: పశ్చిమాసియాలోఇరాన్ ప్రాయోజిత మిలిటెంట్ సంస్థల నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం దాడులు ఉధృతం చేస్తోంది. సెంట్రల్ గాజాలోని డెయిర్ అల్%-%బలాహ్ పట్టణంలో పాలస్తీనా పౌరులు ఆశ్రయం పొందుతున్న అల్%-%అక్సా అమరవీరుల మసీదుపై ఆదివారం ఉదయం బాంబుల వర్షం కురిపించింది. దాంతో కనీసం 19 మంది మరణించారని పాలస్తీనా అధికారులు వెల్లడించారు. డెయిర్ అల్%-%బలాహ్ సమీపంలో శరణార్థులు తలదాచుకుంటున్న పాఠశాల భవనంపై దాడుల్లో నలుగురు మృతిచెందారు. మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకొని మసీదు, పాఠశాలపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఉత్తర గాజాలోని జబాలియా టౌన్‌ను ఇజ్రాయెల్ సైన్యం చుట్టుముట్టింది. ఖాళీ చేసి వెళ్లిపోవాలని స్థానికులను హెచ్చరించింది. జబాలియాపై వైమానిక, భూతల దాడులకు సన్నాహాలు చేస్తోంది. పెద్ద సంఖ్యలో ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు జబాలియా వైపు కదులున్న ఫొటోలు, వీడియోలు బయటకు వచ్చాయి. జబాలియాలో అతి పెద్ద శరణార్థుల శిబిరం ఉంది. ఇక్కడ హమాస్ మిలిటెంట్ల స్థావరాలను నేలమట్టం చేయడానికి ఇజ్రాయెల్ భారీ ఆపరేషన్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. 'యుద్ధంలో మరో దశలోకి ప్రవేశించాం' అంటూ కరపత్రాలను జబాలియాలో జారవిడిచారు. ఉత్తర గాజాలో ఆదివారం భారీగా దాడులు జరిగినట్టు స్థానిక అధికారులు చెప్పారు. చాలా భవనాలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టం వివరాలు తెలియరాలేదు. జబాలియాలో తమ ఇంటిపై వైమానిక దాడి జరిగిందని, తన తల్లిదండ్రులతోపాటు మొత్తం 12 మంది కుటుంబ సభ్యులు మరణించారని ఇమాద్ అలారాబిద్ అనేది వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఇజ్రాయెల్ దాడుల్లో హసన్ హమద్, అనస్ అల్%-%షరీఫ్ అనే జర్నలిస్టులు మృతిచెందారు. ఉత్తర గాజాలో 3 లక్షల మంది పాలస్తీనా పౌరులు ఉన్నారు. వారందరినీ దక్షిణ గాజాకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. ఇజ్రాయెల్ ప్రతిదాడులతో లెబనాన్ రాజధాని బీరుట్ దద్దరిల్లిపోతోంది. నగర దక్షిణ శివారు ప్రాంతమైన దాహియేపై సైన్యం విరుచుకుపడుతోంది. హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా శనివారం రాత్రి నుంచి వైమానిక దాడులు సాగిస్తోంది. 30కిపైగా క్షిపణి దాడులు జరిగాయని, భారీగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయని లెబనాన్ జాతీయ వార్తా సంస్థ వెల్లడించింది. సెప్టెంబర్ 23 తర్వాత ఇవే అతిపెద్ద దాడులని పేర్కొంది. గ్యాస్ స్టేషన్, ఔషధాల గోదాముతోపాటు ఒక ఆయుధాగారంపై ఇజ్రాయెల్ సైన్యం క్షిపణులు ప్రయోగించిందని వెల్లడించింది. ఈ దాడుల్లో కనీసం ఆరుగురు మృతిచెందారని, మరో 12 మంది గాయపడ్డారని ప్రకటించింది. హెజ్‌బొల్లా కూడా వెనక్కు తగ్గకుండా ఉత్తర ఇజ్రాయెల్‌లో సైనిక శిబిరాలపై దాడులకు దిగింది. లెబనాన్ నుంచి దూసుకొచ్చిన 30 రాకెట్లను మధ్యలోనే కూల్చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌లో గత రెండు వారాల్లో 1,400 మంది మృతిచెందారు. 10 లక్షల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. 3.75 లక్షల మంది లెబనీయులు సిరియా చేరుకున్నారు.






# కొత్తగూడ మండల నిరుద్యోగ యువతకు శుభవార్త

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐ.పీ.ఎస్ గారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ వారు మెగా జాబ్ మేళా అక్టోబర్ 8 వ తేదీ మంగళవారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో %గా.దీ% ఫంక్షన్ హాల్ నందు దాదాపుగా 40 కి పైగా కంపెనీలు, 2000 పైచిలుకు ఉద్యోగాలు కనీస వేతనం 12 వేల నుండి ప్రారంభంతో ఉద్యోగాలు లభించును. విద్యార్హతలు మరియు నైపుణ్యం ఆధారంగా మంచి పేరు గల కంపెనీలో ప్రతిభకు తగిన వేతనం లభించును. కనీస విద్యార్హతగా పదవ తరగతి నుండి ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ మరియు ఫార్మసీ విద్యార్హత లకు తగిన ఉద్యోగాలు కలవు. ఏజెన్సీ యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగస్తులుగా మారాలన్న కాంక్షతో మన జిల్లా ఎస్పీ గారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆసక్తిగల నిరుద్యోగ యువకులు ఏడవ తేదీ సాయంత్రం లోగా కొత్తగుడ పోలీస్ స్టేషన్ నందు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లయితే 8వ తేదీన ఉదయం కొత్తగుడ నుండి మహబూబాబాద్ కు వాహనం ఏర్పాటు చేయబడును.

**కొత్తగుడ: 8712656964. కొత్తగుడ 8712656965.**

**ఇట్లు పి.కుశకుమార్ ఎస్సై కొత్తగుడ**

## ఓకే సంవత్సరంలో మూడు కొలువులు

**ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఓటాయి యువకుడు అశోక్**




మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం.ఓటాయి గ్రామానికి చెందిన మాదారపు అశోక్ తండ్రి పుల్లయ్య ఓటాయి గ్రామంలోనివిద్యాభ్యసనం పూర్తి చేసి ఎం ఏ బి ఈ డి పూర్తి అయ్యింది ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అశోక్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆరవజొన్ లో మొదటి ర్యాంక్ సాధించి టీజీటీ ఉపాధ్యాయునిగా గిర్ని బావి విధులు నిర్వహిస్తున్నాడు . ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల లో మహబూబాబాద్ జిల్లాలో 29వ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ కు ఎంపికయ్యారు. 2024లో రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ వార్డెన్ పరీక్షలో ఫలితాల్లో విజయం సాధించి హాస్టల్ వార్డెన్ గా ఎంపికయ్యారు ఒకే సంవత్సరంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు స్నేహితులు వల్లపు రమేష్ మరియు గ్రామస్తులు అశోకుని అభినందించారు


## రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు


(మొదటి పేజీ తరువాయి


హైదరాబాద్: రుణమాఫీ విషయంలో తెలంగాణ రైతులతోపాటు మొత్తం దేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2 లక్షల పంట రుణాలను విజయవంతంగా మాఫీ చేసినట్టు మోసపూరిత వైఖరిని దేశవ్యాప్తంగా ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ఎండగడుతూ హరీశ్‌రావు ఆదివారం బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే విధానాలను అనుసరిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని దేశ ప్రజల దృష్టికి తెచ్చేందుకు లేఖ రాస్తున్నట్టు పేర్కొన్నారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో రుణమాఫీ గడువును ఈ ఏడాది ఆగస్టు 15 వరకు పెంచింది. కానీ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా జరిగిందని సీఎం రేవంత్ చేసిన ప్రకటన పూర్తి అబద్ధమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రూ.లక్ష లోపు రుణం 2.99 లక్షల మందికి, రూ.లక్షన్నర లోపు 1.30లక్షల మందికి, రూ.2లక్షల వరకు 65,231 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఎస్‌బీఐ సమాచారం ప్రకారం 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. ఇతర బ్యాంకుల్లోనూ ఇదే పరిస్థితి.


## చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

ముగిసినప్పటికీ.. జనం లక్షలాదిగా తరలిరావడంతో ట్రాఫిక్ సాయంత్రం వరకూ కొనసాగింది. సొమ్మసిల్లి పడిపోయినవారిని అంబులెన్సుల్లో ఆస్పత్రికి తరలించడం కష్టంగా మారింది. బీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రో స్టేషన్, వెళచ్చేరి వద్ద ఉన్న ఎంఆర్‌టీఎస్ రైల్వేస్టేషన్లు జనంతో కిక్కిరిసిపోయాయి. కాగా, అంతకుముందు మీడియాలో మెరీనా బీచ్ వద్ద తొక్కిలాట జరిగినట్టు వదంతులు వ్యాపించడంతో ఒకింత ఆందోళన నెలకొంది. ఎయిర్‌షోకు లక్షలాదిమంది వస్తారని తెలిసినా... డీఎంకే ప్రభుత్వం తగిన వసతులు కల్పించకపోవడం వల్లే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నాడీఎంకే నేత, మాజీ మంత్రి డి. జయకుమార్ ఆరోపించారు. వారి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. భారత వైమానిక దళం 93వ ఏట అడుగిడిన సందర్భంగా చెన్నై మెరీనా తీరంలో ఆదివారం నిర్వహించిన విన్యాసాలు కన్నుల పండుగలా సాగాయి. ఈ ప్రదర్శనను వీక్షించేందుకు సుమారు 15 లక్షల మందికిపైగా తరలివచ్చారు. దీంతో ఇదొక ప్రపంచ రికార్డుగా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకుంది. ఆదివారం 11 గంటలకు ప్రారంభమైన ఈ విన్యాసాలు రెండు గంటలపాటు చూపరులను కట్టిపడేశాయి.








# ఆ శాఖ అధికారులకు ఇంకా

# గులాబీ మత్తు వదలలేదేమో..!



## డైలీ రిపోర్ట్ చేతిలో మాజీ ఎమ్మెల్యే రెండవ పిఏ

## సమర క్రాంతి భాగోతం..

## ఈ సమర క్రాంతి అధికారి మధ్య జరిగిన బాగోతం కథనాలు మరెన్నో..?

## రేషన్ కార్డు ములుగు జిల్లా లో..

## ఓటర్ కార్డ్-ఆధార్ కార్డు ఏమో సంగారెడ్డి జిల్లా జోగిపేట లో..


## అన్ని సాక్షాదారాలతో వార్త ప్రచురిస్తే.. ఆందోల్ తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి..

## సంబంధం లేని అంశంతో పోలీసులతో పత్రిక ఎడిటర్ కు ఫోన్ కాల్..

## ఆందోల్ డిటి - ఇన్చార్జి తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి లీలలు మరెన్నో..?

## అర్హులకు న్యాయం జరిగేవరకు..అధికారిపై చర్యలు తీసుకొనే వరకు రోజు వరుస కథనాలు మరెన్నో..



**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో అందోల్ గూడెంలో నివాసముంటున్న వ్యక్తి ఎవరో కాదు స్వయానా గత మాజీ బిఆర్ ఎస్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రెండవ పిఏ సమర క్రాంతి. గత గురువారం నాడు డైలీ రిపోర్టులో లిఅనర్హులకు డబుల్ బెడ్ రూమ్ లా?" అనే శీర్షిక వార్త ప్రచురించడం ఆ వార్త కథనానికి రెవెన్యూ శాఖ పెద్ద సార్ కు కోపం వచ్చిందేమో.. ధైలామా లో పడిపోయి నా గురించి పేపర్ గురించి ఆరా తీశారు.**

**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 6 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో అందోల్ గూడెంలో నివాసముంటున్న వ్యక్తి ఎవరో కాదు స్వయానా గత మాజీ బిఆర్ ఎస్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రెండవ పిఏ సమర క్రాంతి. గత గురువారం నాడు డైలీ రిపోర్టులో లిఅనర్హులకు డబుల్ బెడ్ రూమ్ లా?" అనే శీర్షిక వార్త ప్రచురించడం ఆ వార్త కథనానికి రెవెన్యూ శాఖ పెద్ద సార్ కు కోపం వచ్చిందేమో.. ధైలామా లో పడిపోయి నా గురించి పేపర్ గురించి ఆరా తీశారు.ఎవరో కొందరు దుష్టశక్తుల మాటలు విని పోలీస్ స్టేషన్లో తప్పుడు వార్త రాశాడు అంటూ ఫిర్యాదు చేశారని ఆరోపణలు ఆనోట ఈ నోట వినిపిస్తున్నాయి.?అయితే ఇందులో ముఖ్య విషయం ఏమిటంటే ములుగు జిల్లా నివాస వాసి నాన్ లోకల్ సమర క్రాంతి 2023 ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వద్ద రెండో పీఏగా చేరాడు. ఇంద్ర సినిమాలాగే.. నీది తెనాలి నాది తినాలే.. అన్న మాట ఇప్పుడు నిజమైందని చెప్పుకోవచ్చు. ఆందోల్ డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తు ప్రస్తుత ఇంచార్జ్ తహసిల్దార్ గా సాగర్ మధుకర్ రెడ్డి కొనసాగుతున్నారు. గతంలో డిప్యూటీ తహసిల్దారుగా ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ రెండో పిఏగా కొనసాగిన సమరక్రాంతితో మంచి స్నేహమే ఏర్పాటు జరిగిందని సమాచారం..! అసలు కథంతా ఇక్కడే మొదలైందండోయ్..! అదేంటంటారా అక్టోబర్ 22వ తేదీ 2022న రెండు పడకల గదుల కోసం వచ్చిన 1800 పైగా దరఖాస్తులు వచ్చాయి. ఆ దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల యొక్క జాబితాను మూడు సార్లు జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో నోటీసు బోర్డులో అతికించారు.మూడవ జాబితా మాత్రం ఒకవైపు లక్కీ డ్రా జరుగుతున్న సమయంలో అతికించడం విశేషం. లక్కీ డ్రా ప్రక్రియ ద్వారా 576 మందిని గుర్తించారు. అనంతరం లక్కీ డ్రా పద్ధతి ద్వారా అర్హులకు పట్టపత్రాలను అందజేశారు. 576 కు గాను, 516 మంది లబ్ధిదారులను ఎన్నిక చేసిన ఫైనల్ జాబితాను సైతం విడుదల చేశారు.ఆ లక్కీ డ్రా ముగిసిన అనంతరం అనర్హుల్ల పేర్లే డ్రాలో దర్శనమివ్వడంతో చేసేదేమీ లేక అర్హులైన నిరుపేద జనం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన లాభం లేకపోయింది.మిగిలిన రెండు పడకల గదులు ఎన్ని ఉన్నాయో వాటికి ఓ లెక్క అంటూ లేదనే చెప్పుకోవచ్చు.? ప్రభుత్వ నియమ నిబంధనల ఒక లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోవాలి.. ఆ తర్వాత పలు శాఖల అధికారులు పూర్తి విచారణ చేసిన అనంతరం జాబితాలో పేరు చేర్చి నోటీసు లో ఎక్కడం జరుగుతుంది. కానీ అలా ఏమీ లేకుండా కొందరికి అప్పనంగా ప్రభుత్వ రెండు పడకల గదిలో పట్టాలను అందజేసిన వైనం ఆందోల్ తహసిల్దార్ మధుకర్ సాగర్ రెడ్డి కే దక్కిందని చెప్పుకోవచ్చు.డ్రాలో పేరు పలికిన వారే అర్హులు.. అనంతరం డ్రా బాక్స్ లో మిగిలిపోయిన చీటీలను అధికారులు ఆ బాక్స్ ను సీజ్ చేయాలి. ఏదైనా ఆరోపణలు వచ్చినప్పుడు గుర్తించి వారిని తొలగించినప్పుడు మళ్ళీ మిగిలిన ఆ డ్రా బాక్స్ ను ఓపెన్ చేసి అందులో నుండి అర్హులైన వారి పేర్లను తీయాలి కానీ అవేవీ ఇక్కడి తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డికి పట్టింపు లేదు.చాటు మార్గాన ఇంటి పట్టాలను జాబితాలో లేకున్నా ఖాళీ ప్లేస్ లో ఖాళీగా ఉన్నా బ్లాక్ ఫ్లాట్ నెంబర్లలో కొందరు అనర్హులు ఉంటున్నారని వాదన తోపాటు కిరాయిలకు ఇచ్చారనే గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి.కానీ ఆ జాబితా ఇప్పుడు విడుదల చేయడానికి వీలు లేదు అలా చేస్తే తప్పిదం చేసినట్లే అవుతుంది అది ఆ అధికారికి బాగా తెలుసు.?ఎందుకంటే ఆందోల్ నియోజకవర్గం శాసనసభ్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సొంత నియోజకవర్గంలో ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ జోగిపేట మున్సిపల్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు దర్శనమివ్వడంతో ఎంతోమంది బాధితులు వారి గోడును వెల్లపుచ్చుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి దామోదర రాజనర్సింహ ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని రెండు పడకల గదులలో జరిగిన అవకతవకలకు పై పూర్తిగా విచారణ జరిపి అనర్హులను తొలగించి అర్హులకు రెండు పడకల గదులు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అలాగే 2023లో కొందరు బాధితులు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ వచ్చిందని స్వయంగా ఆ అధికారి చెప్పకనే చెబుతున్న పరిస్థితి ఉంది. ఇటు మంత్రి ఆదేశాలు అటు హైకోర్టు ఆదేశాలను సైతం భేఖాతారు చేస్తూ ఏక్ నిరంజన్ లా ఈ అధికారి వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.?అర్హులైన స్థానికులకే ఇల్లు దక్కకపోగా.. స్థానికేతరుడైన అప్పటి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ రెండో పీఏ కి ఇల్లు ఏ జాబితాలో ఎలా దక్కింది.?చాటు మార్గాన అందోల్ గూడెంలోని డబుల్ బెడ్ రూమ్ లో %జు% -బ్లాక్ 09 నెంబర్ గల 2%దీఎఖ% గదిని కేటాయించారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది? ఇతనికి అఫీషియల్ గా ఇచ్చారా? లేదా చాట్ మాటున పట్టా ఇచ్చారా? అనేది క్వశ్చన్ మార్క్ గా మారింది. అయితే ప్రస్తుతం ఉన్న డిప్యూటీ , ఇంచార్జ్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి చేతివాటం తోనే సమార క్రాంతి కి డబుల్ బెడ్ రూమ్ లో ఉండటానికి పర్మినెంట్ గా మకాం పెట్టేందుకు ప్లాన్ వేసారనే ఆరోపణలు గట్టిగానే ఉన్నాయి..? అయితే ఈ కథనానికి రుజువులు లేవు అనుకున్నారో ఏమో? డిప్యూటీ తహసిల్దార్ మధుకర్ రెడ్డి ఎవరో దుష్టశక్తులు చెప్పడం అధికారి వినడమే అధికారి లక్షణమా.! స్థానిక ఎస్సై తో మా పత్రిక రిపోర్టర్ కి ఎడిటర్ కు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురి చేయడం చరవాణి లో మీరు ఎవరు? ఎందుకని ఆ కథనాన్ని రాశారు. అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ లా? అనే కథనాన్ని ఎందుకు రాసారు..డిప్యూటీ తహసిల్దార్ గారు మిమ్మల్ని ఒకసారి రమ్మన్నారు అని చెప్పడం పోలీసుల ఇంట్రెస్ట్ ఏంటో అర్థం కావడం లేదు. డబుల్ బెడ్రూంలో అవకతవకలు చేసినటువంటి అధికారులపై ప్రశ్నిస్తూ వార్తలు రాస్తే పోలీసులతో బెదిరింపు కాల్స్ వచ్చాయంటే రెవెన్యూ అధికారి తప్పు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది.! స్థానికంగా ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కి ఎంత బ్యాగ్రౌండ్ ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆందోల్ గూడెంలోని %జు%-బ్లాక్ లో 09 రెండు పడకల గది జాబితా లిస్టులో అసలు ఎవరి పేరున డ్రా లో పలకలేదు.అధికారి విడుదల చేసిన జాబితాలో ఖాళీగా ఉంది. కానీ ఆ రూములో దర్జాగా సమర క్రాంతి కుటుంబంతో గత ఆరు నెలలుగా నివసించడం విడ్డూరం. ఈ విషయాన్ని ఖండిస్తూ కొంతమంది కలం సైనికుల నోట..ప్రజల నోట డిప్యూటీ తహసిల్దార్ మధుకర్ రెడ్డి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు .నేటి కథనంలో పక్కన ఫోటోలో కనిపిస్తుంది. ములుగు జిల్లా కి చెందిన సమర కాంతి అతని రేషన్ కార్డు అతను %జు% బ్లాక్ 9 లో నివసిస్తున్నటు వంటి ఫోటోలు చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది. స్థానికంగా అధికారులు కుమ్మక్కై అప్పటి రాజకీయ నాయకులతో చేతులు కలిపి అనర్హులకు డబుల్ బెడ్రూం లు కేటాయించారని కోర్టు కేసులో ఉన్నా కూడా వాటిని బేఖాతరు చేశారని పలువురు విమర్శలు చేస్తున్నారు. ప్రతి గృహానికి వెళ్లి వివరాలను సేకరించవలసిన అధికారులు వాటిని సర్వే చేయలేకపోవడం విడ్డూరంగా ఉంది. ఇదంతా జరిగిన తతంగం మంత్రి దామోదర్ రాజనర్సింహకు గాని అప్పటి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కి ఎవరికీ సంబంధం లేదు.. ఒక ప్రజా ప్రతినిధి, అధికారి చేసిన పనే ఈ తప్పుడు పని అని చెప్పుకోక తప్పదు.? గులాబి బాస్ కెసిఆర్ పాలనలో వార్తలు రాస్తే విలేకరుల పైన కేసులు చేయించడం జరిగింది.ప్రభుత్వం మారి 10 నెలలు కాబోతున్న అధికారులు మాత్రం ఇంకా గులాబీ మత్తు నిద్ర వదలలేదేమో అదే ధోరణిని వ్యవహరిస్తున్నారు అనడంలో సందేహం లేదు.అనే ఒకవైపు మంత్రి దామోదర్ రాజనర్సింహ వార్తలను నిజాలుగా ఇటు అధికారులకు ప్రజలకు చూపించే బాధ్యత పాత్రికేయలేదని ప్రతి సభలో ప్రసంగిస్తారు.అవేవీ మొద్దు నిద్రలో ఉన్న అధికారులకు ఆ మాటలేవి పెడచెవిన పట్టక గులాబీ కేసీఆర్ బాటలోనే నడుస్తూ వార్తలు రాస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడము కేసులు పెట్టించే ప్రయత్నాలు చేయడం అనేది ఇంకా కొనసాగుతుందంటే అధికారులు పేద ప్రజల కోసం పనిచేస్తున్నారా.? గులాబీ గూటికి పనిచేస్తున్నారా..అనే అనుమానాలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి.?నాకు పోలీస్ అధికారితో ఫోన్ చేయించిన ఆధారాన్ని వార్త కథనాలను ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నత అధికారులకు పంపించడం జరిగింది.పోలీసులు మీకు కాల్ ఎందుకు చేయడం ఈ విషయంలో పోలీసులు జోక్యం చేసుకోవడం ఇంటి..మరొకసారి పోలీసులు ఫోన్ చేస్తే రికార్డు చేసుకోండి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవు అన్నారు.ఏదేమున్న పూర్తి విచారణ చేపట్టాల్సింది జిల్లా ఉన్నతాధికారులు అని తేల్చి చెప్పారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అర్హులకు మాత్రమే డబుల్ బెడ్రూం లు కేటాయించాలని అదేవిధంగా ఈ - బ్లాక్ 09 లో అర్హుల జాబితాను మరోసారి విచారణ చేపడితే ఇక్కడి డిప్యూటీ తాసిల్దార్ ఇన్చార్జ్ తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి పూర్తి లీలలు బయటపడతాయి. అందులో సమర క్రాంతి కూడా కళ్ల కట్టినట్లుగా అధికారులకు దొరికిపోతే ఆశ్చర్య పోవాల్సిన అవసరం ఏమీ లేదు. కావున జిల్లా పాలనాధికారి వెంటనే అక్కడి నుంచి అనర్హుల తోపాటు మంత్రి దామోదర రాజనర్సింహ గారి పేరు ప్రఖ్యాతలు కాపాడి ఆయన గరీబోళ్ల కి న్యాయం కోసం చేయాలని పరితపిస్తున్నారు.రెను పడక గదుల అవకతవకలకు పాల్పడిన స్థానికేతర్లకు ఇండ్లను కట్టబెట్టడమే కాకుండా వార్తలు రాసిన విలేకరులపై భయభ్రాంతులకు గురి చేసే ఇలాంటి అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని అసలు సిసలైన నిరుపేద అర్హులైన ప్రజలకు న్యాయం చేసి చర్యలు తీసుకోవాలని మంత్రి ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు మరోసారి జారీ జేశారు. ఇంకా గులాబి ప్రభుత్వం లేదు.కానీ ఎవరెవరు గులాబి దళానికి జర్నలిస్ట్ వృతి నీ మరిచ లేక కేసీఆర్ ను అవపోసన పట్టి షాడో జర్నలిస్టు గా వ్యవహరిస్తూ రిపోర్ట్ లపై ఉన్న అన్ని సాక్ష్యాధారాలతో వార్త ల రాస్తున్న జర్నలిస్ట్ లా పై ఆందోల్ లో గులాబి దండు కలం సైనం ఎవరో నాకు అన్ని తెలుసు అవ్వన్నీ ఆటలు మీ వృత్తి మీరు సక్రమంగా నిర్వహించండి. అధికారులకు వత్తాసు పలుకుతూ కేసులు పెట్టాలనే ఆలోచన ధోరణి మార్చుకోవాలని చెప్పకనే చెప్పారు.? ఎవరెవరికి తొత్తులుగా మరి వార్తలు రాస్తున్నారో అన్ని తెలుసు.. ఎవరు ఏమి చేస్తున్నారు అని కూడా అది మర్చిపోకండి.!

సరైన వారికి ఇండ్ల పంపిణీ చేయాలని స్థానికులు సైతం కోరుతున్నారు.

# పేదోడి గొంతుక ఎర్రజెండా...

## పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి.

### ప్రజా సమస్యలను విస్మరిస్తే పోరాటాలు తప్పవు

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

### కంది సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం.



**కంది అక్టోబర్ 06( డైలీ రిపోర్ట్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తే ఎంతటి పోరాటాలకైనా సిపిఎం సిద్ధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సిపిఎం పార్టీ కంది మండలం జనరల్ బాడీ సమావేశ%శీ% కంది లో జరిగింది.ఇటీవల కాలంలో మృతి చెందిన పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారు మరియు వివిధ కారణాల చేత మరణించిన వారందరికీ జనరల్ బాడీ సమావేశంలో సంతాపాన్ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంది మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు లేక కిరాయిలు కట్టలేనటువంటి పరిస్థితుల్లో అనేకమంది పేదలు జీవితాన్ని కొనసాగిస్తున్నారని కాయకష్టం చేసి పొట్ట పోసుకునేటువంటి పేదలకు ఇంటికిరాయి గుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కందిలో కొంతమంది ఆక్రమిస్తున్నారని బట్టి భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకుని పేదలకు ఇన్ని స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల కంటే ముందు ఇచ్చినటువంటి హామీల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన అంశాలను తెచ్చి ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేయ చూస్తోందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటమే ఏకైక మార్గమని అయాన అన్నారు.ఇన్నేళ్ళ స్వతంత్ర భారతంలో ఇంకా మౌలిక వసతుల గురించి మాట్లాడే దౌర్భాగ్య స్థితిలో ఉండటానికి పాలకుల విధానాలే కారణం అన్నారు. దేశ రాజకీయాలు వ్యక్తుల చేతులలో నుండి కార్పొరేట్ కంపెనీల చేతులలోకి వెళ్లిందని,రాజకీయ కార్పొరేటికరణ జరిగి భారత ప్రజాస్వామ్య వ్యవస్థ కే హాని జరిగే అవకాశం ఉందని అన్నారు. సంపదను కేంద్రీకృతం చేసి దేశాభివృద్ధిని వెనక్కి నెట్టేస్తున్న మతోన్మాదులకు వ్యతిరేకంగా దేశ సమగ్ర అభివృదికి సిపిఎం చేసే పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. రైతు రుణ మాఫీలో రైతులు ఇంకా అయోమయంలో ఉన్నారన్నారు.రేషన్ కార్డులు,ఆసరా పెన్షన్‌లు, వెంటనే ఇవ్వాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంటి స్థలాల సమస్యలు,మురికి కాలువలు ,సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నరని అన్నారు. రైతులు, కూలీలు, అసంఘటితరంగ కార్మికులు,మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువజనులు, మహిళలు,దళితులు, మైనార్టీలు తదితరుల సంస్యలపై నికరమైన పోరాటాలు చేశామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటమే ఏకైక మార్గమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం. నరసింహులు,జిల్లా నాయకులు అశోక్,రాజయ్య, మండల కన్వీనర్ ఎన్.శ్రీనివాస్, రామ్ లక్ష్మణ్,రాం చందర్, రాజ మల్లయ్య, భరత్, రాజు, విజయలక్ష్మి,సంజీవ,నర్సింలు,ఆనంద్, సుజాత, షబానా, నసీమా,శేఖర్,మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ యాసిడ్..బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ గుట్టురట్టు...!!

### మూలమాడలో ట్రాస్క్ ఫోర్స్,నవాబ్ పేట్ పోలీసులు దాడులు...!!

### కల్తీ యాసిడును...ఒరిజినల్ పేరుతో విక్రయం ఇద్దరిపై కేసు...!!

### 184 కల్తీ బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్ కాటన్లు..అశోక్ లీ ల్యాండ్ వాహనం స్వాధీనం ...!!

### వివరాలు వెల్లడించిన నవాబ్ పేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్...!!

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బ్యూరో/ నవాబ్ పేట,అక్టోబర్ 06(డైలీ రిపోర్ట్):** గుట్టుచప్పుడు కాకుండా కల్తీ యాసిడును తయారు చేసి ఒరిజినల్ పేరుతో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదైన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.నవాబుపేట ఎస్సై కే.అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఒకే సారి పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో మూలమడ గ్రామానికి చెందిన బంట్వారం బొజిరెడ్డి తన ఇంట్లో యాసిడ్ డబ్బాలలో డిస్టిల్డ్ వాటర్ కలిపి యాసిడ్ ను కల్తీ చేసి అధిక ధరలకు ఒరిజినల్ యాసిడ్ అన్ని విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ట్రాస్క్ ఫోర్స్ పోలీసులు,నవాబ్ పేట్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 50 యాసిడ్ బాక్సులు,134 బ్యాటరీ డిస్టిల్డ్ వాటర్ బాటిల్స్ కాటన్లను,టిఎస్ 34టి 7010 నెంబర్ గల అశోక్ లీల్యాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని అన్నారు.ఈ కల్తీ యాసిడ్ కలిపిన నీటిని ఖాళీ బాటిల్స్ లో నింపి తాండూర్,తదితర ఆటోమొబైల్స్ దుకాణాల్లో ఒరిజినల్ అని నమ్మ పలికి విక్రయాలు జరిపి నిధితుడు సొమ్ము చేసుకుంటున్నారు.ఈ స్వాధీనం చేసుకున్న (సొత్తు) బ్యాటరీ వాటర్ విలువ సుమారు రూ.90వేలకు పైగా ఉంటుందని అన్నారు.కల్తీ యాసిడ్ తో బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం బోజిరెడ్డి వాహన యజమాని రవికిరణ్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునమన్నారు.ఎవరైనా అక్రమవ్యాపారం,రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అరుణ్ కుమార్ హెచ్చరించారు.





## వినాయక వన దుర్గ మాత బృందం ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం

**పటాన్ చెరువు,అక్టోబర్ 06(డైలీ రిపోర్ట్):** జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో దుర్గాభవాని మాత దగ్గర అన్నపూర్ణ దేవి అవతారం రోజు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అన్నదాన దాతలు నీరుడి లక్ష్మయ్య కుమారుడు శ్రీరాములు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాళ్ళకాత్వ ప్రజలు భక్తులు నాయకులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్డ్ మెంబర్ శ్రీరాములు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులు రాళ్లకత్వ గ్రామ ప్రజలపై ఎప్పటికీ ఉండాలని పాడిపంటలు మంచిగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దుర్గాదేవిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం గ్రామ ప్రజలు దుర్గాదేవి టిం సభ్యులందరూ సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం

### సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**అనంతగిరి,అక్టోబర్06(డైలీ రిపోర్ట్):** పేదోడి గొంతుక ఎర్రజెండా అని, ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ తరపున నిరంతరం పోరాటాలను కొనసాగిస్తామని, హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తామని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. అనంతగిరి మండలంలోని శాంతినగర్లో నిర్మాణ, ప్రజా సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు. నిరంతరం ఉద్యమిస్తూ వారి పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారు అన్నారు. ప్రతి మనిషికి పుట్టుక చావు అనేది సహజం కానీ కమ్యూనిస్టులు మాత్రం మరణించిన ప్రజల హృదయాల్లో బతికే ఉంటారని వారన్నారుకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికుల నెత్తిన మోయరాన్ని భారాన్ని మోపి అన్యాయానికి గురిచేస్తుందని వారు అన్నారు. కార్మిక హక్కుల కోసం పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని వారు అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి కామ్రేడ్ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విదానాలను అవలంబిస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రకటించిన 12 వేల భృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బతినేని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి శాఖ ,కార్యదర్శి నాగభద్రం, మోహన్ రెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, మీరాంబి పాల్గొన్నారు .

## శంకర్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్ లో చీకట్లు.. ప్రయాణికులకు ఇక్కట్లు

### వెలిగేది ఎప్పుడో.. ఆరేది ఎప్పుడో.. దేవుడికే ఎరుక!



**శంకర్‌పల్లి అక్టోబర్ 06 (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గాడాంధకారం అలముకొని ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ లోపటికి ప్రయాణికులు వచ్చే రోడ్డుపై వీధి దీపాలు వెలగక పోవడంతో పలు చిమ్మచీకట్లు అలము కుంటున్నాయి. ఎన్నో రోజుల నుండి ఈ సమస్య పట్టిపీడిస్తున్నా ఆర్టీసీ అధికారుల నుండి చలనం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆర్టీసీ బస్టాండ్ లో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వీధిలైట్లు ఎప్పుడు వెలుగుతాయో.. ఎప్పుడు ఆరిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707